www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -100 బుధవారం 9 జులై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# సకాలంలో యూరియా సరఫరా చేయండి

## ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్

పలువురు కేంద్రమంత్రులతో భేటీ

సరిపడా యూరియా విడుదల చేయాలని నడ్డాకు వినతి

జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించాలని గోయల్‌కు అభ్యర్థన





న్యూఢిల్లీ, **జూలై8ప్రజావినికిడి,**
న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ- అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయా÷-యరు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. **మిగతాది** 2లో...

# ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పనికిరావు

బ్రెజిల్‌లో ప్రధాని మోదీ - పాక్, చైనాలకు పరోక్షంగా చురకలు

బ్రెజిల్ అత్యున్నతపౌర పురస్కారం ప్రదానం



బ్రెజిలియా, **జూలై8ప్రజావినికిడి,**
ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పనికిరావని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని, దాన్ని సమర్థించేవారిని భారత్, బ్రెజిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్, చైనాలను ఉద్దేశించి పేర్కొన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వాతో కలిసి మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఈమేరకు స్పష్టం చేశారు. పహల్‌గాం ఉగ్రదాడి సమయంలో భారత్‌కు బ్రెజిల్ మద్దతు ప్రకటించినందుకు ఆ దేశాధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. కాగా ఈ ఇద్దరు నేతలు పలు అంశాలపై చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఆరోగ్యం, ఔషధాలు, అంతరిక్షం, ఆహారం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి పలు అంశాల్లో ఇరు దేశాలు సహకరించుకోవాలని నిర్ణయించినట్లు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. బ్రిక్స్ సమ్మిట్ అనంతరం ప్రధాని మోదీ బ్రెజిలియా చేరుకున్నారు. అల్వారాదా ప్యాలెస్ వద్ద 114 గుర్రాలతో పెరేడ్ నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. కాగా ప్రధాని మోదీకి బ్రెజిల్ అధ్యక్షుడు ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ద గ్రాండ్ కాలర్ ఆఫ్ ద నేషనల్ ఆర్డర్ ఆఫ్ ద సదరన్ క్రాస్' ప్రదానం చేశారు.

# రాముడు పుట్టింది నేపాల్‌లోనే

2లో

శ్రీరాముడి జన్మస్థానంపై మరోసారి నేపాల్ ప్రధాని వ్యాఖ్యలు

రాముడు పుట్టింది నేపాల్‌లోనేనని స్పష్టం చేసిన కేపీ ఓలీ

వాల్మీకి రామాయణమే ఇందుకు ఆధారమని వెల్లడి



# భద్రాద్రి ఈవోపై కబ్జాదారుల దాడి

స్పృహ కోల్పోయిన ఈవో, మరో ఉద్యోగి

ఏపీలోని పురుషోత్తపట్నంలో ఘటన

ఆలయ భూముల్ని కబ్జా చేస్తే పీడీ యాక్టు

మంత్రి కొండా సురేఖ హెచ్చరిక

దాడిని ఖండించిన మంత్రి తుమ్మల



2లో.

# రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధం

## సీఎం రాకున్నా పర్లేదు,

మంత్రులైనా చర్చకు రావాలని కేటీఆర్ డిమాండ్

- రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధమంటూ ప్రెస్ క్లబ్‌కు కేటీఆర్
- ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని విమర్శ
- అసెంబ్లీలో మైక్ ఇస్తే అక్కడే మాట్లాడతామన్న కేటీఆర్

హైదరాబాద్**జూలై8ప్రజావినికిడి,**
తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. **మిగతాది** 2లో...







# మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

## నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ

హైదరాబాద్, **జూలై8ప్రజావినికిడి,**
జర్మనీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేస్‌మెంట్ అధికారుల ప్రతినిధి బృందం మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి డా.వివేక్ వెంకట స్వామితో సమావేశమయ్యారు. శాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ దాన కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# సభలో చర్చిద్దామంటే ప్రెస్‌క్లబ్‌లో రాద్ధాంతం

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎసకు డిపాజిట్లు గల్లంతే: భట్టి

కేటీఆర్ పిచ్చికుక్కలా ఒర్లుతున్నడు: రామ్మోహన్‌రెడ్డి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

నేను స్పందించేంత స్థాయి కేటీఆర్‌ది కాదు: మహేషగౌడ్

మీ నాన్నని ప్రతిపక్ష హొదా అడుక్కో: పొన్నం ప్రభాకర్

చెల్లెలి ఫోన్ ట్యాప్ చేసిన నీచ చరిత్ర నీది: అద్దంకి దయాకర్

రేవంత్‌ను అంటే కోసి కారం పెడతాం: కవ్వంపల్లి సత్యనారాయణ



2లో.

# హైడ్రా పనితీరు అద్భుతం

## : హైదరాబాద్‌లో కర్ణాటక ఇంజనీర్ల బృందం

హైదరాబాద్ చెరువుల పునరుద్ధరణ పనుల పరిశీలన

హైడ్రా పనితీరుపై కర్ణాటక ఇంజనీర్ల బృందం ప్రశంసలు

అన్ని రాష్ట్రాలకూ హైడ్రా లాంటి వ్యవస్థ అవసరమని అభిప్రాయం

చెరువుల కబ్జాల వల్లే వరదలొస్తున్నాయని వెల్లడి

తమ రాష్ట్రంలోనూ ఏర్పాటుకు కర్ణాటక ప్రభుత్వం యోచన

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన చెరువుల పరిరక్షణ కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. హైదరాబాద్‌లో 'హైడ్రా' ఆధ్వర్యంలో జరుగుతున్న చెరువుల పునరుద్ధరణ పనులను కర్ణాటకకు చెందిన ఇంజనీర్ల బృందం మంగళవారం పరిశీలించింది. **మిగతాది** 2లో...



# రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)




ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కే÷–చీలో సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిక్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్ధంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు.రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చుని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు.సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన తర్వాత పార్టీ నేతలతో కలిసి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు బయల్దేరారు.

# రాముడు పుట్టిందినేపాల్‌లోనే

**శ్రీరాముడి జన్మస్థానంపై మరోసారి నేపాల్ ప్రధాని వ్యాఖ్యలు**

**జూలై8ప్రజావినికిడి,**
నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలీ మరోసారి శ్రీరాముడి జన్మస్థలంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీరామచంద్రుడు భారతదేశంలోని అయోధ్యలో కాకుండా, తమ దేశమైన నేపాల్‌లోనే జన్మించారని ఆయన పునరుద్ఘాటించారు. ఖాట్మండులో జరిగిన పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వాదనను వినిపించారు.తాను సొంతంగా ఈ మాటలు చెప్పడం లేదని, వాల్మీకి రాసిన అసలైన రామాయణం ఆధారంగానే ఈ విషయం చెబుతున్నానని కేపీ ఓలీ స్పష్టం చేశారు. రాముడు పుట్టిన నిజమైన ప్రదేశం నేపాల్‌లోనే ఉందని, ఈ నిజాన్ని ప్రచారం చేయడానికి ప్రజలు ఏమాత్రం వెనుకాడొద్దని ఆయన పిలుపునిచ్చారు.గతంలో 2020లో కూడా ఓలీ ఇదే తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తమ దేశంలోని చిత్వాన్ జిల్లా థోరి ప్రాంతమే అసలైన అయోధ్య అని, అక్కడే రాముడు జన్మించారని అప్పట్లో పేర్కొన్నారు. కేవలం రాముడే కాకుండా, శివుడు, విశ్వామిత్రుడు కూడా తమ దేశంలోనే జన్మించారని ఓలీ తాజాగా తెలిపారు. ఇతిహాసాల్లో పేర్కొన్న పలు ప్రదేశాలు ప్రస్తుతం నేపాల్‌లోని సున్‌సారి జిల్లాలో ఉన్నాయని ఆయన అన్నారు.

# సకాలంలో యూరియా సరఫరా చేయండి

(మొదటి పేజీ తరువాయి)

యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అఅలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ– అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ – వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ – బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ – విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు– చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ – బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో–డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.



## మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

## నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ

(మొదటి పేజీ తరువాయి)

ఈ బృందంలో శ్రీమతి బియాంకా మరియా కుంజ్, శ్రీమతి డిజెజ్నా హర్టిక్, అబ్దుల్‌రహ్మాన్ అల్తాష్లేహ్ పాల్గొన్నారు. వీరితో పాటు– ఏఒ ఇండియా నుండి సీనియర్ ప్రతినిధులు కూడా ఉన్నారు. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఉమ్మడి చొరవ అయిన ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ లో భాగంగా ఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఉంది. జర్మనీ అంతటా ఉన్న ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలలో తెలంగాణ నుండి అర్హత కలిగిన నర్సులకు ఉచిత జర్మన్ భాషా శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్, ఇతర రంగాలకు, ముఖ్యంగా జర్మనీ ఆస్బిల్‌డంగ్ ప్రోగ్రామ్ కింద ఐటీఐ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఇటువంటి అంతర్జాతీయ సహకారాలను విస్తరించడం యొక్క ప్రాముఖ్యతలను తెలియజేశారు. సహకారానికి కొత్త మార్గాలను ప్రారంభించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. సంస్థ భవిష్యత్తులో ఇటు–వంటి ప్రాజెక్టులను చురుకుగా కొనసాగి అమలు చేస్తుందని తెలిపారు. ప్రస్తుత నియామక ప్రక్రియలో భాగంగా ప్రతినిధి బృందం జూలై 9 నుండి 17 వరకు బేగంపేటలోని పర్యాటక భవన్‌లో తెలంగాణ నర్సుల ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జూలై 2024లో ఇంటర్వ్యూ చేయబడిన 2024 బ్యాచ్ కింద ఎంపికైన నర్సులు ఇ1–స్థాయి జర్మన్ భాషా శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. వీసా, డిప్లాయ్‌మెంట్ ఫార్మాలిటీ–లు పూర్తయిన తర్వాత అక్టోబర్–నవంబర్ 2025 నాటికి జర్మనీకి వెళ్తారని తెలిపారు. బృందం సందర్శనలో భాగంగా, తార్నాకలోని నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులతో కూడా కలిసారు, అక్కడ వారు జర్మనీలో భారతీయ నర్సులకు తగు జీతంతో పాటు– ఇతర ప్యాకేజీలు, కుటుంబ వీసా స్పాన్సర్‌షిప్, దీర్ఘకాలిక సెటిల్‌మెంట్ ఎంపికలతో సహా విస్తారమైన కెరీర్ అవకాశాలను వివరించారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌కు విద్యార్థులు, అధ్యాపకుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర, ప్రభుత్వం అందిస్తున్న అంతర్జాతీయ అవకాశాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విదేశీ కెరీర్ మొబిలిటీని ప్రోత్సహించడంలో, స్థిరమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు, నైతిక నియామక కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని నైపుణ్యం కలిగిన యువతకు ప్రపంచ ఉపాధి మార్గాలను తెరవడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

# భద్రాద్రి ఈవోపై కబ్జాదారుల దాడి

**స్పృహ కోల్పోయిన ఈవో, మరో ఉద్యోగి**
**ఏపీలోని పురుషోత్తపట్నంలో ఘటన**
**ఆలయ భూముల్ని కబ్జా చేస్తే పీడీ యాక్టు**
**మంత్రి కొండా సురేఖ హెచ్చరిక**
**దాడిని ఖండించిన మంత్రి తుమ్మల**

భద్రాచలం/ **జూలై8ప్రజావినికిడి,**
సీతారామచంద్రస్వామి ఆలయ భూముల ఆక్రమణ అంశం మరోసారి రణరంగాన్ని తలపించింది. ఏపీలోని ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాద్రి రామయ్య భూముల్లో అక్రమార్కులు చేస్తున్న నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లిన దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి, కాంట్రాక్టు ఉద్యోగి వినీల్‌తో పాటు మరికొందరు సిబ్బందిపై ఆక్రమణదారులు దాడి చేశారు. పురుషోత్తపట్నంలోని రాములోరి భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తెలుసుకున్న ఆలయ అధికారులు సోమవారం వెళ్లి, అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆక్రమణదారులు దాడికి యత్నించడంతో వెనుదిరిగారు. రెండోరోజు మంగళవారం ఈవో రమాదేవి సిబ్బందితో కలిసి అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లారు. 'నిర్మాణాలు ఆపేందుకు మీరెవరు?' అంటూ దేవస్థానం అధికారులు, సిబ్బందిని ఆక్రమణదారులు, స్థానికులు ప్రశ్నించారు. ఈ భూములు భద్రాద్రి ఆలయానివని, తమ వద్ద అన్ని పత్రాలూ ఉన్నాయని ఈవో స్పష్టం చేశారు. ఈ



సమయంలో అధికారుల చేతుల్లో ఉన్న పత్రాలను ఆక్రమణదారులు లాక్కున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. 'మళ్లీ మా స్థలంలోకి ఎందుకొచ్చారు? వెళ్లిపోండి' అంటూ ఆక్రమణదారులు ఆలయ అధికారులు, సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. అది కాస్తా తోపులాటకు దారితీసింది. అదే సమయంలో కొందరు ఈవో రమాదేవిపై దాడి చేశారు. ఆమె స్పృహ కోల్పోవడంతో భద్రాచలంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఘటనలో కాంట్రాక్టు ఉద్యోగి వినీల్ కూడా అస్వస్థతకు గురికావడంతో అతన్ని కూడా ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. ఈ తోపులాటలో అక్రమంగా ఇంటిని నిర్మిస్తున్న పున్నమ్మ కూడా స్పృహ కోల్పోయింది. కాగా, అక్రమ నిర్మాణాలు అడ్డుకునేందుకు వెళ్లే సమయంలో ఎటపాక రెవెన్యూ, పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చినా సరిగా స్పందించలేదని ఆలయ అధికార వర్గాలు తెలిపాయి. ఒక్క హెడ్ కానిస్టేబుల్‌ను పంపారని వాపోయారు. భద్రాచలం పోలీసులు కూడా ఎటపాక పోలీసులకు సమాచారం ఇచ్చారని, వారు స్పందించకపోవడంతోనే దాడి జరిగిందని అధికారులు ఆరోపిస్తున్నారు.

**కబ్జా చేస్తే పీడీ యాక్టు**
భద్రాద్రి రామాలయ ఈవో రమాదేవి, సిబ్బందిపై దాడిని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా ఖండించారు. అధికారులపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. ఆలయ భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు నమోదు చేసి, జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈవోను ఫోన్‌లో పరామర్శించారు. భద్రాద్రి రామయ్య భూముల సమస్యను పరిష్కరించాలని ఏపీ సీఎం చంద్రబాబును కోరారు. ఈవోపై దాడిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖండించారు. దాడిపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆస్పత్రికి వెళ్లి ఈవో రమాదేవిని పరామర్శించారు. దాడిని అర్చక, ఉద్యోగ జేఏసీ ఖండించింది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ కోరారు. కాగా, ఆలయ అధికారులు, సిబ్బందిపై ఆక్రమణదారులు దాడి చేసిన ఘటనపై రెండు రాష్ట్రాల్లోని పోలీసు నిఘా వర్గాలు ఆరా తీస్తున్నాయి. దాడి ఎలా జరిగిందనేదానిపై సమాచారాన్ని సేకరిస్తున్నాయి. ఈవో రమాదేవి నుంచి కూడా వివరాలు తెలుసుకున్నట్లు సమాచారం. కాగా, ఈవోపై దాడికి సంబంధించి ఏఈవో రామకృష్ణారావు ఎటపాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కొందరిపై కేసు నమోదు చేసినట్లు ఎటపాక సీఐ తెలిపారు.

**ఈవోపై దాడి హేయమైన చర్య**
ఈవో రమాదేవిపై దాడి చేయడం హేయమైన చర్య అని డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి, మరో సంఘం నేత కె.చంద్రమోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈవో రమాదేవిపై జరిగిన దాడిని ట్రెసా అధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి ఖండించారు.

# సభలో చర్చిద్దామంటే ప్రెస్‌క్లబ్‌లో రాద్ధాంతం

మహబూబాబాద్, **జూలై8ప్రజావినికిడి,**
తెలంగాణ సిద్ధించాక రాష్ట్రంలో పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధిపై గోదావరి, కృష్ణ జలాలపై అసెంబ్లీలో చర్చకు తాము సిద్దమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు. ఇదే విషయంపై కేసీఆర్ సభలో చర్చకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిస్తే ఆయన రారు మేము వస్తామని కేటీఆర్ చివరకు హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌కు పోయి చర్చకు వచ్చామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తనతో ముఖ్యమంత్రి చర్చకు రావాలంటూ ప్రెస్‌క్లబ్‌లో కేటీఆర్ సవాళ్లు విసరడంపై భట్టి స్పందించారు. కృష్ణ, గోదావరి జలాలను ఇష్టం వచ్చినట్లు వాడుకోండని ఏపీ సర్కారుకు కేసీఆర్ చెప్పింది నిజం కదా? అని ప్రశ్నించారు. సంబంధిత వీడియోలను కూడాముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో చూపించారని గుర్తు చేశారు. ప్రాజెక్టుల పేరుతో లక్షన్నర కోట్లు ఖర్చు చేసి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టుమని పదెకరాలకు కూడా నీరందించలేదని ఎద్దేవా చేశారు. ఇదే ధోరణి కొనసాగితే వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కవని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. కేటీఆర్‌ది తాను స్పందించేంత స్థాయి కూడా కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు.ఆయన ప్రజా సమస్యలపై మాట్లాడాలంటే అసెంబ్లీ ఉందని, అసెంబ్లీలో ప్రతిపక్షాలకే ఎక్కువ సమయం ఇస్తున్నామని అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలపైఅసెంబ్లీలోనే చర్చిస్తారని, కేటీఆర్‌కు చేతనైతే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. కేసీఆర్‌తో లేఖ రాయించుకుని, ఆయన వద్ద నుంచి ప్రతిపక్ష నేత హోదా తీసుకుని చర్చకు రావాలని కేటీఆర్‌కు సలహా ఇచ్చారు. అసెంబ్లీలో చర్చ అయితేనే అంతా రికార్డుల్లో ఉంటుందన్నారు.

# హైడ్రా పనితీరు అద్భుతం

## : హైదరాబాద్‌లో కర్ణాటక ఇంజినీర్ల బృందం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను చూసి వారు ప్రశంసల వర్షం కురిపించారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా, కాలుష్యం బారిన పడి పూర్తిగా కనుమరుగైన చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తున్న తీరు అద్భుతంగా ఉందని ఇంజనీర్ల బృందం అభిప్రాయపడింది. చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములను కాపాడటం కత్తి మీద సాము లాంటిదని, అలాంటి క్లిష్టమైన పనిని తెలంగాణ ప్రభుత్వం సమర్థంగా నిర్వహిస్తోందని కొనియాడింది. చెరువులు, నాలాలు కబ్జాలకు గురికావడం వల్లే నగరాల్లో వరదలు ముంచెత్తుతున్నాయని వారు పేర్కొన్నారు. హైడ్రా గురించి పత్రికల్లో చదివి ప్రత్యక్షంగా చూసేందుకు ఇక్కడికి వచ్చామని బృంద సభ్యులు తెలిపారు. తమ రాష్ట్రంలో కూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కొనేందుకు హైడ్రా తరహాలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా కర్ణాటక ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వారు వెల్లడించారు. అన్ని రాష్ట్రాలకు ఇలాంటి వ్యవస్థ ఎంతో అవసరమని వారు స్పష్టం చేశారు. ప్రారంభంలో కేవలం చెరువుల పరిరక్షణకే పరిమితమైన హైడ్రా, ప్రస్తుతం తన పరిధిని విస్తరించుకుని సమగ్రంగా పనిచేస్తున్న విషయం తెలిసిందే.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం 9 జులై 2025

# జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ పోరాటం చేస్తుంది..

### టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు..

### మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక..



**ప్రజావినికిడి, (మహేశ్వరం):జులై 8,** టిడబ్ల్యూజేఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం న్యాయ పోరాటం చేస్తుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు.మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలోని రఘుపతి కాంప్లెక్స్ లో టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

**టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం నూతన కమిటీ**

టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడిగా తడక నర్సింహ,కార్యదర్శిగా కోర్వీ సురేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా రాందాస్,మిద్దింటి ప్రభాకర్,మీసాల శ్రీనివాస్ రావు,సహాయ కార్యదర్శులుగా పార్లకుర్ల వెంకటేష్,మారమోనీ ప్రశాంత్,కోశాధికారిగా రాజు,ప్రచార కార్యదర్శిగారాజేశ్వరిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ రిపోర్టర్లు గణేష్,సురేష్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు శ్రీరాములు,శేఖర్, ఆంజనేయులు,చండీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల శ్రీనివాస్ గుప్త..



**ప్రజావినికిడి,(నాగోల్):**అండర్ 13 డబుల్స్ విభాగంలో నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన పొద్దుటూరి అన్య మరియు వైభవ్ రమ్య కు నాగోల్ లోని ఉప్పల శ్రీనివాస్ నివాసం లో సన్మానించి ఇద్దరికీ తలో 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ, క్రీడాకారులను అభినందించారు.జాతీయ స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.క్రీడాకారులకు ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోశాధికారి హర్ష, క్రీడాకారుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్..




**ప్రజావినికిడి,(కాచిగూడ):**జిహెచ్ఎంసి కాచిగూడ వార్డ్ కార్యాలయంలోని శ్రీ దుర్గమ్మ దేవాలయంలో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత,ఎస్ ఎస్ తిరుపతి నాయక్, సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ సద్దాం, సతీష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# టీజేఎస్ ఆధ్వర్యంలో బోనాల పండుగ



**ప్రజావినికిడి, (ముషిరాబాద్):**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నమైన ఆషాడమాస బోనాలను తెలంగాణ జన సమితి లోయర్ ట్యాంక్ బండ్ సమీపంలోని కనకాల కట్ట మైసమ్మ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు.తెలంగాణ జన సమితి అనుబంధ కార్మిక విభాగం ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ జెఎసీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ బోనాలకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కోదండరాం హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి అనుబంధ విభాగాల నాయకులు,ఆకుల శ్రీనివాస్,జహీరుద్దీన్, జగదీష్,బాల్‌రాజ్, బస్తి దవాఖాన ఉద్యోగులు మెతుకు ఉప్పలయ్య,రౌతు నరసింహ,శ్రీలత, భవిక,ప్రదీప్, లావణ్య,రాష్ట్ర నాయకులు,మహిళా జన సమితి నేతలు, గ్రేటర్ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పుడు పోరాడకపోతే ఇంకెప్పుడు 42 శాతం రిజర్వేషన్ సాధించలేము..

### కోటి మందికి పైగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఐదు శాతం ఉన్న అగ్రకులాల నాయకత్వమే ఆధిపత్యం చెలాయిస్తోంది..

### ఫరూక్ నగర్ మండలం గంటల వెల్లి గ్రామంలో బీసీ సేన నూతన కమిటీ ఎన్నిక..

### కార్యక్రమానికి హాజరైన పలువురు బీసీ సేన ముఖ్య అతిథులు నాయకులు..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

బీసీ సేన గ్రామ కమిటిలలో బాగంగా ఫరూక్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఆర్. కృష్ణయ్య నేత్రత్వంలో, బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటైంది.దీనికి జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్ ముదిరాజ్, నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, ఫరూకనగర్ మండల అధ్యక్షులు షాబాద్ రవికుమార్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బచ్చలి నరేష్,షాద్ నగర్ టౌన్ ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి హాజరైయ్యారు.ఈ కార్యక్రమానికి కత్తి చంద్రశేఖరప్ప అధ్యక్షత వహించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్ మాట్లాడుతూ,దేశంలో 120 కోట్ల జనాభా ఉందని అందులో బీసీ లు అధికంగా ఉన్నారని,మనం చాలా వెనుకబడి ఉన్నామని,అట్టడుగు వర్గాల స్థాయిలో మనం ఉన్నామని అయన తెలిపారు. ఇప్పుడు పోరాడకపోతే ఇంకెప్పుడు 42% రిజర్వేషన్ సాధించలేమని,మనం పోరాడితే మన పిల్లలకు చదువుల్లో కానీ,ఎన్నికల్లో, అన్నింటిలో లాభాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. అనంతరం



మండలాద్యక్షులు షాబాద్ రవికుమార్ మాట్లాడుతూ, తెలంగాణ మొత్తం 3 కోట్ల పైన జనాభా ఉందని,అందులో బీసీలు 1కోటి కి పైగా ఉన్నారని,మనం అధికంగా ఉన్న రాష్ట్రం లో 5% ఉన్న అగ్రకులాల ఆధిపత్యం ఎక్కువగా ఉందని, అప్పుడు తెలంగాణ రావడం కోసం ఎంత ఉద్యమాలు చేసామో, అలా చేస్తేనే మన హక్కుల్ని మనం సాధించుకుంటామని అయన తెలిపారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప మాట్లాడుతూ బీసీ సేన ఏ పార్టీ కి సంబంధం లేదని, గ్రామంలో బీసీలకు ఏ సమస్య ఉన్న తీర్చడానికే బీసీ సేన ఉన్నదని,ఏ సమస్య ఉన్న మా దృష్టి కి తీసుకొస్తే పరిస్కారం దిశగా ఆలోచిస్తామని అయన వ్యాఖ్యనించారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌరవధ్యక్షులుగా వి. వజ్రలింగం,అధ్యక్షులు గా కుమ్మరి లింగం, ఉపాధ్యక్షులుగా అంజయ్య,వి. రవిశంకర్,ప్రధాన కార్యదర్శిగా మంగలి శ్రీకాంత్,కార్యదర్శిగా కావలి వీరేందర్ (ప్రభు ),కోశాధికారిగా కె. సదానందం ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడికి వెళ్లే భక్తుల ఆవేదనను అర్థం చేసుకోండి..

### గుడి లోపల పూజాధికాలకు సంబంధించిన రుసుము చార్ట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది..

### కోళ్ల బలికి 101/- రూపాయల డిమాండ్ చేయడం పద్ధతి కాదు..

### డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ మెంబర్ దిడ్డి గోపాల్ నారాయణ..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పరిగి రోడ్డు విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న పోచమ్మ దేవాలయం అత్యంత ప్రసిద్ధి చెందింది. దేవాలయంలోని పోచమ్మ దేవతను పట్టణ వాసులు ఒక గ్రామ దేవతగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తూ ఇనుముక్కులు చెల్లిస్తూ ఉంటారు. మొక్కుల చెల్లింపులో భాగంగా తమకు తమ కుటుంబాలకు మేలు జరగాలని, కల్లు చాకతో పాటు కోళ్లను కూడా బలిస్తూ ఉంటారు.అలా కోళ్లను బలి ఇచ్చే కార్యక్రమంలో దేవస్థానానికి సంబంధించిన కొందరు డిమాండ్ గా నూట ఒక్క రూపాయలను వసూలు చేస్తున్నారని, దీని ద్వారా భక్తులు ఆవేదన చెందుతున్నారని, దీనికి సంబంధించి తక్కువగా



(25/- రూపాయలు) రుసుం వసూలు చేయాలని డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ మెంబర్ డిడి గోపాల్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయానికి సంబంధించి వివిధ రకాల సేవలకై దేవాలయం లోపల సేవలకు సంబంధించి దేవాలయం కమిటీ వారు రుసుం చార్ట్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే భక్తులకు దేవాలయం హుండీలో డబ్బులు వేయడానికి అవకాశం కల్పిస్తే ఆ డబ్బులు దేవాలయ అభివృద్ధికి ఉపయోగపడతాయని అంతేకాని దేవాలయాల చట్టం ప్రకారం భక్తులను డిమాండ్ చేయవద్దని, భక్తుల శ్రేయస్సు దేవాలయ అభివృద్ధికి ఎంతో పాటు పడుతుందని దిడ్డి గోపాల్ నారాయణ కోరుతున్నారు.

# మహంకాళికి దేవాలయానికి 8 లక్షల చెక్కు అందజేత



**ప్రజావినికిడి,(అంబర్ పేట్) :** ఆషాఢ మాసం బోనాల సందర్భంగా అంబర్ పేట్ మహంకాళి దేవాలయానికి రూ.8 లక్షల చెక్కును మంత్రి పొన్నం ప్రభాకర్ అంబర్ పేట్ దేవస్థాన సేవా సమితి అధ్యక్షులు వై.శంకర్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్ల రూపాయలను విడుదల చేసిందని అన్నారు.నియోజక వర్గంలో జరిగే బోనాల పండుగకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంగా పని చేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హనుమంత్‌రావ్ మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని దేవాలయాలకు సహకరించడం ఎంతో అభినందనీయమన్నారు. మళ్లీ వచ్చే ఏడాదికి 10 లక్షలు కేటాయించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి ఓకే అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు,అంబర్ పేట్ దేవాలయ సలహాదారు దుర్గా ప్రసాద్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్ గౌడ్,ఉపాధ్యక్షులు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహణ కార్యదర్శి దోమకొండ కిషోర్,కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్,ఆలయ మెంబర్స్ జీ.సునీల్ గౌడ్, బీ.శశికాంత్ గౌడ్, రావుల సుధాకర్ దేవాలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ కళ్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం కైసర్ నగర్ ప్రాంగణ డబల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్స్ లో బండారం దశరథ్ కుమారుడు నవీన్ స్వగృహము లో మంగళవారం ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావులశేషగిరి.వారితోపాటు రావుల రాజన్న మురళీకృష్ణ భాస్కర్ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలు..







**ప్రజావినికిడి,(కేశంపేట):** కేశంపేట మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో "ఇందిరా మహిళా శక్తి సంబరాలు" సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశానికి మండల అభివృద్ధి అధికారి కిష్టయ్య హాజరు అయి మాట్లాడుతూ ప్రభుత్వ సహకారం తో మహిళా సంఘాలు ఎంతో ప్రగతి సాధించయని అన్నారు.స్కూల్ యూనిఫామ్ కుట్టు కేంద్రాలు,అమ్మ ఆదర్శ పాఠశాల లకు చైర్మన్ గా ఏర్పాటు.పోల్ట్రీ, డైరీ,పాడి పరిశ్రమ, ఎంటర్ ప్రైజెస్, సోలార్ యూనిట్లు, ఆర్టీసీ బస్సులు,గోదాం లు ,పెట్రోలు బంక్ లు మొదలైన స్కీములు ఏర్పాటు చేసి కోటి మహిళా లను కోటీశ్వరులను చెయ్యడమే ప్రభుత్వం లక్షం అన్నారు.ఈసమావేశంలో సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య లక్మి ,కార్యదర్శి సుగుణమ్మ కోశాధికారి గీత,మండల ఎపియం భగవంతు,సీసీ లు రామచంద్రయ్య, మల్లేష్ ,యాదయ్య, నర్సింహా,సమాఖ్య అకౌంటెంట్ కవిత, వివిధ గ్రామాల అధ్యక్ష ,కార్యదర్శి లు మరియు వివోఏ లు పాల్గొన్నారు.

### ఇందిరా మహిళా శక్తి సంబరాలు షెడ్యూలు

7 నుండి 18 వరకు సంబరాలు..
7న జిల్లా స్థాయిలో,
8న మండల స్థాయిలో,
9న గ్రామ స్థాయిలో, 10న నుండి 18 వరకు నియోజకవర్గ స్థాయిలో వడ్డీ లేని ఋణాలు చెక్ ల పంపిణీ కార్యక్రమాలు ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో జరుగుతాయని పేర్కొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల కోసమే బిఆర్ఎస్ రంకెలు..

## మరోసారి కేసీఆర్ అండ్ కో కు కర్రుకాల్చి వాతపెట్టండి..

## రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** రాబోయే స్థానిక ఎన్నికలలో లబ్ధిపొందేందుకు బిఆర్ఎస్ నాయకులు రంకెలు వేస్తున్నారని, వారికి మరోసారి తెలంగాణ ప్రజానీకం కర్రుకాల్చి వాతపెట్టాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో రైతు సమస్యలపై కేటీఆర్ మొసలి కన్నీరు కార్చి సిఎం రేవంత్‌ను దుర్భాషలాడారని అటువంటి వ్యక్తులకు ఈ సభ సరైన సమాధానమని అన్నారు.మహబూబాబాద్ మండలం సోమాల తండాలో మంగళవారం ప్రజాపాలన ప్రగతిబాట పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ,ఎంపీ బలరాం నాయిక్ ఎమ్మెల్యేలు మురళీనాయిక్,కనకయ్య,నాగరాజు,విప్ రామచంద్ర నాయిక్, ప్రభుత్వ సలహాదారు వేంరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొని సుమారు 100 కోట్ల రూపాయిల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్దదారులకు అందజేశారు.ఈ



సందర్భంగా మంత్రి పొంగులేటిశ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,గడచిన 18నెలల ఇందిరమ్మ రాజ్య పాలనలో పేదవాడికి కష్టం కలగకుండా పథకాలు అందించామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతుబంధు,సన్నబియ్యం,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇలా ఎన్నో పథకాలను ప్రజలకు అందించామన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో రైతులకు17వేల కోట్లు రుణమాఫీ చేస్తే తాము పది నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయిలు రుణమాఫీ చేసామని గుర్తుచేశారు.9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుభరోసా అందించామని వివరించారు.ఈ నియోజకవర్గానికి 4వేలకు పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు.పేదలే లక్ష్యంగా తాము పథకాలు అమలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు పోట్లగిత్తల్లా రోడ్లపై పడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇష్టానురీతిలో మాట్లాడుతున్నారని, ఈ రోజు హైదరాబాద్‌లో కేటీఆర్ రంకెలకు ఈ ప్రగతిపాలన సభే సమాధానమని అన్నారు.పదేళ్లపాటు రాష్ట్రాన్ని గాదె కింద పందికొక్కుల్లా తెగతిని బలిసిన ఆ నాయకులకు ఇప్పటికే రెండు సార్లు ప్రజలు బుద్ధి చెప్పారని, ఆ రెండు ఎన్నికల్లో గుండు కొట్టారని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లోకూడా మరోసారి బి ఆర్ ఎస్‌కు అలాగే బుద్ధిచెప్పాలని, ఇందిరమ్మ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మీరు చేసే అరాచకాలకు మరిన్ని ప్రతిఫలాలను అనుభవిస్తారని మంత్రి పొంగులేటి బిఆర్ఎస్ నేతలకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా వేదికపైనుంచి పొంగులేటి నివాళులు అర్పించారు.

# మీరు పాత బిచ్చగాళ్ళా..?

లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్లక్ష్యానికి కారణం మీరు కదా..?

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు కాంగ్రెస్ నాయకుల కౌంటర్..

పదేళ్లు ఎమ్మెల్యేగా పాలించి లక్ష్మీదేవి పల్లిని ఎందుకు వదిలేశారు..?

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు 40 శాతమే ..

మీ గురించి గొప్పలు.. అవతలి వారి గురించి విమర్శలు మానుకోండి..



**ప్రజా వినికిడి,(షాద్ నగర్):** కాంగ్రెస్ పార్టీలను కొత్త బిచ్చగాళ్ళు అంటూ మాట్లాడుతున్న షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఆయనతో సహా పార్టీలో ఉన్న నాయకులు పాత బిచ్చగాళ్ళ జాబితాలోకి వస్తారా అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తూ మీ గురించి గొప్పలు అవతలి వారి గురించి విమర్శలు చేయడం మానుకోవాలని విమర్శించారు.షాద్ నగర్ కాంగ్రెస్ సీనియర్ పార్టీ నేతలు కొందుర్గు మండలం పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య,సీనియర్ నాయకులు రఘుమారెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, అధికారం మీ చేతికి వచ్చాక అడ్డగోలు పనుల కోసం బిచ్చగాళ్ళ అవతారం ఎత్తింది బిఆర్ఎస్ నాయకులేనని అన్నారు.పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు ఐదు లిఫ్టులు పూర్తయితే మరి లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు.కెసిఆర్ కుర్చీ వేయించుకొని మరి లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తానని,ఇదే అంజయ్య యాదవ్ లక్ష్మీదేవి పల్లి పూర్తి చేయకపోతే ఓట్లు అడగనని ఆరోజు అబద్ధాలు ఆడారని ధ్వజమెత్తారు.నీ మొహం పెట్టుకుని గత ఎన్నికల్లో అంజయ్య యాదవ్ ఓట్లు అడిగారని స్థానిక నాయకులు ప్రశ్నించారు.లక్ష్మీదేవి పల్లి పై గొంతు చించుకొని ప్రతిపక్షాలు పాదయాత్రలు రౌండ్ టేబుల్ సమావేశాలు ప్రత్యక్ష పరోక్ష ఆందోళనలు చేపట్టిన పదెండ్లు ఎమ్మెల్యేగా పనిచేసి ఒక్కరోజు కూడా ప్రాజెక్టు పనుల ప్రారంభోత్సవం కోసం పనిచేయని మాజీ ఎమ్మెల్యే అంజయ్య కాంగ్రెస్ నాయకులను కొత్త బిచ్చగాళ్లు అంటుంటే నవ్వొస్తుందని దెప్పి పొడిచారు.కాంగ్రెస్ పార్టీ నాయకులను కొత్త బిచ్చగాళ్లుగా సంబోధించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య మరి ఆయన పార్టీ శ్రేణులు పాత బిచ్చగాళ్ళని కాంగ్రెస్ నాయకులు సంబోధించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమే అని అన్నారు కేవలం 40 శాతం పనులే పూర్తి చేసి మొత్తం చేశామని డప్పు కొట్టుకుంటున్నారని విమర్శించారు. మిషన్ భగీరథ పేరుతో సగం సగం పనులు చేసి పైపుల లీకేజీతో నీటిని వృధా చేసి గొప్పగా చెప్పుకోవడం బీఆర్ఎస్ కే చెల్లింది అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే మిషన్ భగీరదను పూర్తిస్థాయిలో అమలు చేయగలిగిందని, ఇప్పటికీ బీఆర్ఎస్ వదిలేసిన పలు కాలనీలకు నీళ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. చెరువులను బాగు చేస్తామంటూ మిషన్ కాకతీయ అనే పేరు పెట్టి నాయకులు ఎంత మింగారో అందరికీ తెలుసు అని ఆరోపించారు. బీఆర్ఎస్ చేసిన పనులకు కాంగ్రెస్ టెంకాయలు కొడుతుంది అని విమర్శించడం హాస్యాస్పదమన్నారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం హడావిడిగా శంకుస్థాపనలు చేసి వెళ్లిపోతే వాటికి నిధులు మంజూరు చేయించి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పనులు చేస్తున్నారని, నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న అంజయ్య యాదవ్ వదిలేసి వెళ్లిన చాలా పనులను ఇప్పుడు తమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూర్తి చేస్తున్నారని వారు అన్నారు. అనవసరంగా కాంగ్రెస్ పై లేనిపోని విమర్శలు చేస్తూ నోరు పారేసుకుంటే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ను కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాతాల గోపాల్ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు..




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** జననేత పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమం గాజులరామారం మహాదేవపురం చౌరస్తాలో కుత్బుల్లాపూర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాతాల గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు ఆరే శ్యామల కారుమూరి వెంకట్ రెడ్డి స్పోక్ పర్సన్స్ వైయస్సార్ జయంతి వేడుకల్లో కేక్ కట్ చేయించి వైయస్సార్సీపీ నాయకులకు అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోవైయస్సార్ అభిమానులు ఆదినారాయణ రెడ్డి,శ్రీనివాస్, రమేష్,రాఘవరెడ్డి,రాజు,సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ఉదయ్, రాజు,దయామని,లలిత మన్మధరావు,రాంభూపాల్ రెడ్డి,రామాంజనేయులు,రమేష్ రెడ్డి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## రోడ్లు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ...



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని డివిజన్.1, క్రాంతినగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడవటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగాపాల్గొన్నానియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసిఅధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు రాజి రెడ్డి, జీవి.రెడ్డి,నవీన్, ప్రభాకర్,బుగ్గ రెడ్డి,రాజసుర,శ్రీధర్, సురేష్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ప్రగతి నగర్ లో వైయస్ విగ్రహానికి పూలమాల వేసి,కేక్ కట్టింగ్ చేసి ఘన నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు,బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు,మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టియుసి, ఎన్ఎస్యుఐనాయకులు, కార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు.



## తెలుగు నేలపై చెరగని జ్ఞాపకం,,

### మహానేత వైఎస్సార్ 76వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి,ప్రజా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా వారిని మనసారా స్మరించుకుంటూ ఆ మహనీయుడు విగ్రహానికి పూలమాల వేసి,ఘన నివాళులర్పించిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్,మాజీ కార్పొరేటర్లు పెద్దిరెడ్డి సుజాత,బాలాజీ నాయక్,సురేష్ రెడ్డి, చిట్ల దివాకర్,మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్. మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ,డా.వైస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహా నాయకుడు.ఈ కార్యక్రమంలో నాయకులు సంబాశివా రెడ్డి,కుమార్ రెడ్డి,బొబ్బ శ్రీనివాస్,మేకల మధుసూదన్, స్వామి,నాగ శ్రీనివాస్, సలీం,యువ నాయకులు ఆనంద్ రెడ్డి, వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, వెంకటేష్ ( వైయస్), వెంకట్ రావు, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు,ముకంటి, లక్ష్మాజీ,వెంకరెడ్డి, రవీందర్,బుజ్జి,రవి ప్రసాద్, శివ,యువకుడు ఆవుల రామ్ చరణ్, మహిళా నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సంతోష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కెఎస్ఆర్..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోనిరాజీవ్ గృహకల్ప నివాసులు వరలక్ష్మి కుమారుడు సంతోష్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,ప్రభాకర్ రెడ్డి,బాలకృష్ణ,పీతాని శ్రీనివాసరావు,కుమార్ యాదవ్,మంగా శ్రీనివాసరావు,శ్రీశైలం యాదవ్,ప్రేమ్ కుమార్,మహిపాల్, రఘు,వెంకట్ రెడ్డి,ఆటో శ్రీను, గౌస్,రామానాయుడు,సుధాకర్,సుదర్శన్,చిరంజీవి, రామచంద్రనాయక్,నాగభూషణం, ఏడుకొండలు, భుజంగరావు, శివ నాగరాజు యాదవ్,రాధా,జ్యోతి, మార్తమ్మ,సరితరెడ్డి,నవ్య, సత్యవతి,చిన్ని,వరలక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెకు టిడబ్ల్యూజెఎఫ్ మద్దతు..

### అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేందర్,నరేశ్..

### కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం అవసరం..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
వేతన సవరణ చట్టంతోపాటు మొత్తం 44 కార్మిక చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మె పిలుపుకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా టిడబ్ల్యూజెఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి నరేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల కోసం,జర్నలిస్టు చట్టం అమలులోకి రావాల్సిన అవసరాన్ని వారు స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా జరగనున్న సమ్మెలో ప్రతి ఒక్క జర్నలిస్టు పాల్గొని ఐక్యతను చాటాలని,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఉద్యమానికి సంఘీభావంగా నిలవాలని నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చే ప్రతి పిలుపుకు టిడబ్ల్యూజెఎఫ్ సంపూర్ణ మద్దతుతో పాటు క్రియాశీలకంగా పాల్గొంటుందన్నారు.

# బీసీ మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి..

### బీసీ సేన పట్టణ అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్..

### 4వ వార్డు లోని రాం నగర్ కాలనీ లో మహిళాకమిటీ ఏర్పాటు..



**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**బీసీ మహిళలు అన్ని రంగాలలో రాణించి ముందడుగు వేయాలని బీసీ సేన పట్టణ అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని నాలుగో వార్డ్ లో గల రాంనగర్ లో బీసీ సేన మహిళా కమిటీని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు 75 సంవత్సరాలుగా వెనుకలలో ఉన్నారని ఎప్పుడైనా ముందుకు వచ్చి సామాజికంగా, ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి మహిళకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు. అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర అప్ప తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక..**

కాలనీలోని నూతన కమిటీని 15 వ వార్డు మహిళా అధ్యక్షురాలు, పట్టణ ప్రధాన కార్యదర్శి సింధూర ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కమ్మరి అనసూయ, ఉపాధ్యక్షులుగా రామదాసు కళ,ప్రధాన కార్యదర్శిగా మాధవి ముదిరాజ్, కార్యదర్శిగా చాకలి ప్రభ,కోశాధికారిగా పావని పద్మశాలి ఎన్నికయ్యారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చాయ్ పే చర్చా.

### డెక్కన్ చాయ్ హౌస్ లో గ్రామస్తులతో మాజీ ఎమ్మెల్యే చిట్ చాట్



**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు మంగళవారం లింగారెడ్డి గూడ గ్రామం సమీపంలో ఉన్న డెక్కన్ చాయ్ హౌస్ లో గ్రామస్తులతో కలసి పలు అంశాల పట్ల మాట్లాడుతూ చాయ్ పే చర్చ చేస్తూ కనిపించారు. లింగారెడ్డి గూడ గ్రామానికి సంబంధించిన పలు అంశాలు గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు దృష్టికీ తీసుకువచ్చారు. అన్ని అంశాలను చర్చించిన తరువాత డెక్కన్ చాయ్ హౌస్ నడుపుతూ స్వయం ఉపాధి పొందుతున్న లింగారెడ్డి గూడ గ్రామానికి చెందిన రంగంపల్లి అశోక్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఎవరిపై ఆధారపడకుండా స్వయం ఉపాధి పట్ల ఆసక్తి చూపి ఆర్థికంగా ఎదిగే ప్రయత్నం చేస్తున్న అశోక్ కు మంచి భవిష్యత్ ఉంటుందని,కష్టపడిన వారు కచ్చితంగా సుఖ పడతారని అన్నారు. సమాజంలో ఒకరికి అన్యాయం చేయకుండా చేసే ప్రతి పనిలో ధర్మం ఉండాలన్నారు. డెక్కన్ చాయ్ లో చాయ్ చాలా బావుందని అశోక్ ను అభినందించారు.

# నిసార్ ను స్మరించుకుందాం..

# భావితరాలకు స్ఫూర్తిగా నిలుద్దాం..

### తెలంగాణ రాష్ట్రప్రభుత్వ సాంస్కృతికశాఖసలహామండలి సభ్యులు..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
ప్రజా కవి, వాగ్గేయకరుడు, మహమ్మద్ నిసార్ సమాజ సేవను ప్రముఖ కవులు, కళాకారులు పేరుపేరునా కొనియాడారు,మంగళ వారం స్థానిక షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో తెలంగాణప్రజానాట్యమండలి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన నిసార్ యాది సభలో పాల్గొన్న కవులు కళాకారులు మాట్లాడుతూ నిసర్ ఒక ప్రజా కళాకారుడిగా సమాజ శ్రేయస్సుకోరి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు దరువు అంజన్న,పసునూరి రవీందర్,పల్లె నర్సింహ, మాట్లాడుతూ,ప్రజా కళాకారునిగా నిసార్ తెలంగాణ ప్రజానాట్యమండలిలో క్రియాశీలక పాత్ర వహించారని, తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించారని ఎటువంటి స్వార్ధం లేనివాడు నిసార్ అని అన్నారు. అదేవిధంగా ఆయన రాసినటువంటి పాటలు ఏమైనా పుస్తక రూపంలో రాకపోతే వాటిని ప్రభుత్వంతో చర్చించి పుస్తక రూపంలో తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని వాళ్లు తెలిపారు. ఈ సందర్భంగా నిస్సార్ భాయ్ పాడిన పాటలను వాళ్లు పాడి సబికులను ఆలోచింపజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ కవి మోహన్ బైరాగి మాట్లాడుతూ, నేటి కవులు కళాకారులు నిసార్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయనతో పయనం చేయడం గర్వంగా ఉందని అన్నారు, శాంతి సంఘం నాయకులు కిషన్ రావు మాట్లాడుతూ, నేటి యువత పెడతారు పడుతున్న ఈ తరుణంలో నిస్సార్ రాసినటువంటి పాటలను నేటికీ ప్రదర్శించే అవకాశం ఉందని వాటిని ప్రజానాట్యమండలి ఉపయోగించాలని హితవు పలికారు. కుల నిర్మూలన సంఘం నాయకులు రవుఫ్ మాట్లాడుతూ, సమసమాజ స్థాపన కోసం నిస్సార్ చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్మాట్లాడుతూ, వాస్తవానికి నిస్సార్ లేని లోటు పూడ్చడం చాలా కష్టమని నిస్సార్ ను ప్రజానాట్యమండలి కోల్పోవడం తీరనిలోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ సహాయ కారదర్శి ఉప్పలయ్య,సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి మహేష్, హరినాథ్ రావు,స్వామీ,సహదేవ్ రెడ్డి,సదానందం, సాయిలు,ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు బాబు,కార్యదర్శి భాస్కర్,జర్నలిస్టు డప్పు రామస్వామి, తొండ వెంకట్,మల్లేష్, దుర్గయ్య ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ప్రమీల,రాజేశ్వర్ రావు,కళాకారుడు బాలు,మహమ్మద్ నిసార్ కుమారులు రిజ్వాన్ మరియు మనవళ్లు,మహిళా సంఘం నాయకులు హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# వైస్సార్ గొప్ప దార్శనికుడు...

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, వైస్సార్ అభిమాని ఎం.డి.ఇబ్రహీం..

### షాద్ నగర్ లో ఘనంగా వైస్సార్ జయంతి వేడుకలు.. వైస్సార్ విగ్రహనికి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు..





**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఆచంచల నిబద్దత,నిస్వార్థమైనా పాలనతో ప్రజలకు సుపరిపాలన అందజేశారని,ప్రజా సేవకై తన జీవితాన్ని త్యాగం చేశారని, అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం కృషిచేసిన దార్శనికుడని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వైయస్సార్ అభిమాని ఎం.డి.ఇబ్రహీం అన్నారు. మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని ఇబ్రహీం ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణ ముఖ్య కూడలిలో ఉన్న వైస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఇబ్రహీం మాట్లాడుతూ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైస్సార్ సేవలు మరువలేమాని ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. 108,ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్మెంట్, రైతులకు ఉచిత కరెంటు వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రజలు కోరుకున్న పాలను అందించినందుకే ఇన్ని ఏళ్లయినా ఆయన ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా, ప్రజాసేవ చేయడంలో ఆయన చూపిన మార్గంలో నడుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, సీనియర్ నేతలు కృష్ణారెడ్డి, రఘునాయక్, తిరుపతి రెడ్డి, బాలరాజ్ గౌడ్, జమ్రుద్ ఖాన్,మాజీ కౌన్సిలర్ కృష్ణవేణి, మాజీ ఎంపిటిసి శ్రీశైలం,యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, ముబారక్, కొప్పునూరు ప్రవీణ్, బీసీ సేన నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, లింగారెడ్డి గూడా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సేవలు మరువలేనివి..

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి..

### వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కాంగ్రెస్ నాయకులు..



**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**
ప్రజా సేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్థ నిఖర్సైన నేతల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అగ్ర గణ్యులని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. 76 జయంతి సందర్భంగా షాద్ నగర్ చౌరస్తాలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మైనార్టీ నాయకుడు మహ్మద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై అనంతరం వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొనిరావడానికి మందు వేసవిని కూడా లెక్క చేయకుండా రాష్ట్రమంతా పాదయాత్ర చేసి పార్టీకి అధికారాన్ని కట్ట బెట్టిన ధీశాలి అని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై. ఎస్.రాజశేఖర్ రెడ్డి పేరు స్పురణకు రాగానే ముందుగా అందరికి గుర్తుకు వచ్చేది అయన పంచె కట్టనీ,తెలుగు సంప్రదాయం అంటే ఆయనకు ఎక్కడలేని గౌరవం,అభిమానం అని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడ్డారనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,నేతలు రఘు నాయక్,కృష్ణ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, జృమద్ ఖాన్, ఇబ్రహీం,అందే



మోహన్ ముదిరాజ్, వర్ష గౌడ్,కృష్ణవేణి, మురళీమోహన్(అప్పి) శ్రీనివాస్ యాదవ్, రఘుమా రెడ్డి,వెంకట్ కృష్ణ రెడ్డి,బాలరాజు గౌడ్,కొప్పునూరి ప్రవణ్,పులి మామడి రాజేష్ గౌడ్, మాధవులు,జయ ప్రకాష్, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్,అందే శ్రీకాంత్, ప్రదీప్ ముదిరాజ్, సాయి కుమర్,మంగ అశోక్,కరుణాకర్, లింగారం యదయ్య , మహబూబ్,నెహ్రూ నాయక్,బాల గంగాధర్ తిలక్, ఇస్సాక్,రవి కుమార్, అన్వర్,శంకర్, లింగారెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టిది వంద సంవత్సరాల చరిత్ర..

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య.. ఫరూక్ నగర్ మండల 6వ మహాసభ..**

**అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూదాన భూములు కబ్జాదారుల నుండి వాటిని కాపాడాలి..**

**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**రోజురోజుకు ప్రభుత్వ భూములు మరియు భూదాన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని భూ కబ్జాదారుల నుండి వాటిని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నాడు పెన్షనర్స్ హాల్ లో జరిగిన సిపిఐ ఫరూక్ నగర్ మండల 6వ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములు మరియు భూదాన భూములు ఇతర మిగులు భూములో అసైన్డ్ భూములు వేలాది ఎకరాలు ఉన్నాయని ప్రభుత్వం పర్యవేక్షణ లేకపోవడం వల్ల భూ కబ్జాదారులు యదేచ్ఛగా ఆ భూములను ఆక్రమించుకొని కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ఆయన విమర్శించారు.సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన పట్టణ కేంద్రాలలో విస్తృతంగా సంబరాలను నిర్వహించాలని సిపిఐ చరిత్రను ప్రజలకు తెలిపే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సిపిఐ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి ఆనాటి బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమ స్ఫూర్తితో ఈ దేశంలో విప్లవద్యమాలు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ కార్యకర్తలు ప్రజలు ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో జిల్లావ్యాప్తంగా భూ పోరాటాలు నిర్వహించి ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలను గుడిసెలు వేయించి భూ పోరాటం నిర్వహిస్తామని ఆయన తెలిపారు

ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు ఫరూక్ నగర్ మండల నిర్మాణ బాధ్యులు జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య చంద్రబాబు గోవింద నాయక్ రమేష్ రాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు

### నూతన కమిటీ ఎన్నిక

మండల కార్యదర్శిగా లింగం నాయక్ సహాయ కార్యదర్శి పవన్ చౌహాన్ రమేష్ వీరితోపాటు 9 మంది కార్యవర్గం 21 మందితో కౌన్సిల్ సభ్యులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్టు జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య ప్రకటించారు.

# వైస్సార్ గొప్ప దార్శనికుడు...

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, వైస్సార్ అభిమాని ఎం.డి.ఇబ్రహీం**

**షాద్ నగర్ లో ఘనంగా వైస్సార్ జయంతి వేడుకలు..**

**వైస్సార్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు..**



**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఆచంచల నిబద్ధత,నిస్వార్థమైనా పాలనతో ప్రజలకు సుపరిపాలన అందజేశారని, ప్రజా సేవకై తన జీవితాన్ని త్యాగం చేశారని, అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం కృషిచేసిన దార్శనికుడని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వైయస్సార్ అభిమాని ఎం.డి.ఇబ్రహీం అన్నారు. మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని ఇబ్రహీం ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణ ముఖ్య కూడలిలో ఉన్న వైస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైస్సార్ సేవలు మరువలేమాని ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. 108,ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్మెంట్, రైతులకు ఉచిత కరెంటు వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రజలు కోరుకున్న పాలను అందించినందుకే ఇన్ని ఏళ్లయినా ఆయన ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన కొనియాడారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా, ప్రజాసేవ చేయడంలో ఆయన చూపిన మార్గంలో నడుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, సీనియర్ నేతలు కృష్ణారెడ్డి, రఘునాయక్, తిరుపతి రెడ్డి, బాలరాజ్ గౌడ్, జమ్రుద్ ఖాన్, మాజీ కౌన్సిలర్ కృష్ణవేణి, మాజీ ఎంపిటిసి శ్రీశైలం,యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, ముబారక్, కొప్పునూరు ప్రవీణ్, బీసీ సేన నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, లింగారెడ్డి గూడా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టిది వంద సంవత్సరాల చరిత్ర..

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య.. ఫరూక్ నగర్ మండల 6వ మహాసభ..**

**అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూదాన భూములు కబ్జాదారుల నుండి వాటిని కాపాడాలి..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రోజురోజుకు ప్రభుత్వ భూములు మరియు భూదాన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని భూ కబ్జాదారుల నుండి వాటిని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు.మంగళవారం నాడు పెన్షనర్స్ హాల్ లో జరిగిన సిపిఐ ఫరూక్ నగర్ మండల 6వ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములు మరియు భూదాన భూములు ఇతర మిగులు భూములో అసైన్డ్ భూములు వేలాది ఎకరాలు ఉన్నాయని ప్రభుత్వం పర్యవేక్షణ లేకపోవడం వల్ల భూ కబ్జాదారులు యదేచ్ఛగా ఆ భూములను ఆక్రమించుకొని కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ఆయన విమర్శించారు.సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన పట్టణ కేంద్రాలలో విస్తృతంగా సంబరాలను నిర్వహించాలని సిపిఐ చరిత్రను ప్రజలకు తెలిపే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సిపిఐ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.





తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి ఆనాటి బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమ స్ఫూర్తితో ఈ దేశంలో విప్లవద్యమాలు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ కార్యకర్తలు ప్రజలు ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో జిల్లావ్యాప్తంగా భూ పోరాటాలు నిర్వహించి ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలను గుడిసెలు వేయించి భూ పోరాటం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు ఫరూక్ నగర్ మండల నిర్మాణ బాధ్యులు జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య చంద్రబాబు గోవింద నాయక్ రమేష్ రాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

మండల కార్యదర్శిగా లింగం నాయక్ సహాయ కార్యదర్శి పవన్ చౌహాన్ రమేష్ వీరితోపాటు 9 మంది కార్యవర్గం 21 మందితో కౌన్సిల్ సభ్యులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్టు జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య ప్రకటించారు.

# పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన పట్నం అవినాష్ రెడ్డి..

**షాబాద్ నుండి తెలంగాణ భవన్ కు తరలి వెళ్లిన బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు.**





ప్రజావినికిడి,(షాబాద్): జులై 8: పదేళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో రైతులకు మేలు గురించి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ ప్రభుత్వంతో బహిరంగ చర్చకు వెళ్ళిన బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మద్దతుగా షాబాద్ మండలం నుంచి మాజీ జెడ్పీ టీసీ పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నగరంలోని తెలంగాణ భవన్ కు తరలి వెళ్లారు. అనంతరం పట్నం అవినాష్ రెడ్డి కే టీ ఆర్ ను మర్యాద పూర్వకంగ కలిశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్ రావు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సమాజంలో ఉన్న అసమానతలను తొలగించవచ్చు..

**ఉన్నత విద్యలు.. విద్యార్థుల భవిష్యత్తుకు పూలబాటలు.. లయన్స్ క్లబ్ ఆధ్వరంలో పేద విద్యార్థులకి ఉచిత నోట్ పుస్తకాలు..**

**నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీ కృష్ణ..**

ప్రజా వినికిడి,(షాద్ నగర్):విద్య ద్వారానే సమాజంలో ఉన్న అసమానతలను తొలగించవచ్చని, చిన్నతనం నుంచే బాగా కష్టపడి చదివి ఉన్నత విద్యలు అభ్యసిస్తే ఆ ఉన్నత విద్యలే అందరి జీవితాలకు పూల బాటలుగా మారుతాయి అని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు వంశీకృష్ణ అన్నారు.లయన్స్ క్లబ్ అఫ్ షాద్ నగర్ అధ్యక్షులు రాంచందర్ ఆధ్వర్యంలో ఫరూఖ్ నగర్ మండలం అన్నారం గ్రామం లోని ప్రైమరీ స్కూల్ లో పేద విద్యార్థులకి నోట్ పుస్తకాలను బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీ కృష్ణ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి లయన్ సాయికృష్ణ , జోనల్ చైర్మన్ కమ్మదనం సందీప్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కేవలం విద్య ద్వారానే సమాజంలో ఉన్న అసమానతలు తొలగించి ప్రతి ఒక్కరి అభివృద్ధి వైపు నడవచ్చని ఒక దేశ అభివృద్ధి




గాని ఒక వ్యక్తి అభివృద్ధి గాని తరగతి నాలుగోడల మధ్యనే నిర్మించబడుతుంది కాబట్టి చిన్నారులు అందరు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని చక్కగా చదివి ప్రయోజకులు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారెడ్డి,లయన్ మల్చలం మురళి, లయన్ గిరిబాబు, లయన్ బాలబ్రహ్మాచారి,బీజేపీ




నాయకులు వినోద్ నాయక్,శివశంకర్, బొక్క కృష్ణ, లయన్ రెడ్యానాయక్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్ పల్లి ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు..

**ప్రజా వినికిడి, (శంషాబాద్):జులై 8,** శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామ రెవెన్యూలో సర్వేనెంబర్ 129,142 లో మొత్తం 25 ఎకరాల 10 గుంటల భూమి వుండగా,ఈ భూమి గత కొన్ని రోజుల క్రితం ప్రభుత్వ భూమిగా సదరు హైకోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చుకున్నారు. కావున ప్రభుత్వము భూమిని స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారులు ఆర్ఐ కృష్ణ,ఆర్ ఐ సారిక,ఇతర రెవెన్యూ సిబ్బందితో కలిసి హెచ్చరిక క బోర్డును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి గ్రామ ప్రజల విజయంగా భావిస్తూ ఈ భూమి గ్రామస్తులకే చెందే విధంగా అధికారులను కోరుతూ సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మాజీ సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ దండు ఇస్తారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇందుకు సుల్తాన్ పల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.




# 6 సంవత్సరాల కీర్తన అనే మైనర్ బాలిక కిడ్నాప్ కలకలం..

**కల్లు తాగించి, మాయమాటలు చెప్పి గుర్తుతెలియని మహిళ కిడ్నాప్..**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు..**



**ప్రజావినికిడి, (శంషాబాద్):జులై 08,** శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 సంవత్సరాల కీర్తన అనే మైనర్ బాలిక కిడ్నాప్ కలకలం రేపింది.కిర్తన అనే మైనర్ బాలిక కిడ్నాప్ కు గురైంది.ఈనెల 1వ తేదీన లక్ష్మీ అనే మహిళ తన ఇద్దరు కూతుర్లతో కలిసి శంషాబాద్ కల్లు కాంపౌండ్కు వెళ్ళింది. ఈ క్రమంలో ఆమె పెద్ద కూతురు కీర్తనను దగ్గరికి తీసుకున్న ఓ గుర్తు తెలియని మహిళ మాయమాటలు చెప్పి కల్లు గించింది, అనంతరం బాలికను తీసుకుని



వెళ్లిపోయింది.కొద్ది సేపటి తర్వాత తన కూతురు కనిపించకపోవడంతో విషయాన్ని గమనించిన చిన్నారి తల్లి కూతురు కోసం వెతికింది. మంగళవారం శంషాబాద్ ఎయిర్పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేసింది.రంగంలోకి దిగిన పోలీసులు సీసీ కెమెరాలు ద్వారా విచారణ జరిపారు.ఓ మహిళ చిన్నారికి కల్లు తాగించి తన వెంట తీసుకువెళ్లిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి.ఈ మేరకు కేసు నమోదు తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్.జి.ఐ ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపారు.

# శిధిలమైన ఇందిరమ్మ ఇళ్లకు బదులు కొత్తవి కేటాయించాలి..

**-శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్..**



**ప్రజా వినికిడి, (శంషాబాద్):జూలై 08:** శంషాబాద్ మండల పరిధిలోని పెద్దషాపూర్ రెవెన్యూలో గత 45 ఎళ్ల క్రితం నాటి ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ ఆవాస్ యోజన క్రింద నిర్మించి ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు నేడు పూర్తి స్థాయిలో శిథితావస్థకు చేరి కొన్ని పూర్తిగా కూలిపోయి వాటిల్లో నివాసముంటున్న ప్రజలు రోడ్డున పడ్డారు.నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కేటాపులో వీరికి మొదటి ప్రాధాన్యత కల్పించి ఇళ్లు లేని పేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరవ తీసుకొని జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు ఇవ్వాలని శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



### పెద్ద షాపూర్ గ్రామంలో క్రీడాప్రాంగణం

# పల్లె ప్రకృతి వనం స్థలం కబ్జాకు యత్నం..

**పట్టించుకోని మండల అధికారులు.. మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్..**

**ప్రజా వినికిడి, (శంషాబాద్):జులై 8,** పెద్ద షాపూర్ గ్రామంలో పెద్ద షాపూర్ గ్రామంలో క్రీడాప్రగణం,పల్లె ప్రకృతి కేటాయించిన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అన్నారు. క్రీడాప్రగణం పల్లె ప్రకృతి వనం నర్సరీ అదేవిధంగా మండల కార్యాలయ సముదాయం కోసం పెద్ద షాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని 24 సర్వే నెంబర్లు గల భూమిని గతంలో ప్రభుత్వ ఆధీనంలో సర్వే నిర్వహించి కేటాయించారు. ఇప్పుడు అదే స్థలం కొందరు వ్యక్తులు ఈ సర్వే నెంబర్లు దాదాపు ఎకరం భూమి పైగా ఆక్రమించి కబ్జా చేసి దున్నేశారు.ఇంత పెద్ద స్థాయిలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతున్న రెవెన్యూ అధికారులు మాత్రం మండల పరిషత్ అధికారులు గానీ గమనించక పోవడం గమనార్హం అని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఫోన్ ద్వారా సంప్రదిస్తే స్పందించకపోవడం శోచనీయం ఈ విషయంపై స్థానిక శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ మాట్లాడుతూ, పెద్ద షాపూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 244లో పెద్ద షాపూర్ గ్రామ అభివృద్ధి అవసరాల కోసం గతంలో పెద్ద షాపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా మార్చడం కోసం అనువైన ప్రదేశంగా ప్రభుత్వం




గుర్తించింది అందుకు తగిన వనరులు పెద్ద షాపూర్ గ్రామ రెవెన్యూ లో ఉన్నందున మండల కేంద్రానికి అనువైన ప్రదేశంగా ఉంటుందని ఇక్కడ పోలీస్ స్టేషన్ సైతం నిర్మించడం జరిగింది అనుగుణంగా మండల కార్యాలయ సముదాయాల కోసం 2004 సర్వే నెంబర్ భూమిని అధికారులు పిటిపి కింద తీసుకొని సర్వే నిర్వహించి కంచెను వేయడం జరిగింది ఈ ప్రాంగణంలో మొత్తం దాదాపు 5 ఎకరాల పొలం ఉండగా... అందులో కొంత క్రీడా ప్రాంగణం,నర్సరీ,పల్లె ప్రకృతి వనం,తదితర గ్రామ అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగింది.అయితే ఇప్పుడు కొందరు వ్యక్తులు ఈ రెవెన్యూ పరిధిలో దాదాపు రెండు ఎకరాల భూమిని కంచె ధ్వంసం చేసి దున్ని కబ్జా చేసి అన్యక్రాంతం చేస్తున్నారు ఇంత జరుగుతున్న గ్రామ సెక్రెటరీ మండల రెవెన్యూ అధికారులు మండల పంచాయతీ అధికారులు గాని



ఎన్నడు పట్టించుకున్న పాపాన పోలేదు అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం శోచనీయమని ఆయన ఈ సందర్భంగా అన్నారు వెంటనే ఇకనైనా అధికారులు స్పందించి ఈ భూమిపై అక్రమానికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని మాజీ మండల ఎంపీపీ చెక్కల ఎల్లయ్య డిమాండ్ చేశారు. లేనియెడల పై అధికారులకు జిల్లా కలెక్టర్కు సైతం ఫిర్యాదు అందించడం జరుగుతుందని ఈ భూ అక్రమాలను ఆపేందుకు ఎక్కడికైనా వెళ్తామని ఆయన అన్నారు ఇకనైనా ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పెద్ద షాపూర్ లో భూములపై సర్వే నిర్వహించి భూములు కాపాడాలని మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అన్నారు. పెద్ద షాపూర్ గ్రామంలో క్రీడాప్రగణంలో రక్షణ గోడా లేక పశువులకు అనువైన స్థలంగా మారింది ఇందులో గ్రామ యువత ఆడుకోవాల్సింది పోయి పశువులకు ఆవాసస్థలంగా మారింది అదే కాక ఇదే స్థలంలో కొందరు వ్యక్తులకు సైతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని అన్నారు.

### హిమాచల్ వరదలు..

## 67 మంది ప్రాణాలు కాపాడిన శునకం

**కొండచరియలు విరిగిపడటాన్ని ముందే పసిగట్టిన పెంపుడు కుక్క**

**కుక్క అరుపులతో నిద్రలేచి ఊరిని ఖాళీ చేయించిన యజమాని**

**కళ్ల ముందే నేలమట్టమైన పదుల సంఖ్యలో ఇళ్లు**

**మండి జిల్లా సియాతి గ్రామంలో జూన్ 30న ఈ ఘటన**



హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు సృష్టిస్తున్న విలయం మధ్య, ఓ మూగజీవి 67 మంది ప్రాణాలను కాపాడింది. పెంపుడు కుక్క అరవడంతో పెను ప్రమాదం నుంచి 20 కుటుంబాలు సురక్షితంగా బయటపడ్డాయి. కళ్ల ముందే తమ ఇళ్లు మట్టిలో కలిసిపోయినా, ప్రాణాలతో బయటపడ్డామని గ్రామస్థులు ఊరట చెందుతున్నారు. మండి జిల్లా ధర్మపూర్ ప్రాంతంలోని సియాతి గ్రామంలో జూన్ 30 అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది.
భారీ వర్షం కురుస్తుండగా, నరేంద్ర అనే గ్రామస్థుడి ఇంట్లో నిద్రిస్తున్న కుక్క అర్ధరాత్రి సమయంలో గట్టిగా అరవడం, ఊళలు వేయడం ప్రారంభించింది. "దాని అరుపులకు నాకు మెలకువ వచ్చింది. వెళ్లి చూడగా ఇంటి గోడకు పెద్ద పగులు కనిపించి, నీరు లోపలికి రావడం మొదలైంది. వెంటనే కుక్కతో పాటు కిందకు పరిగెత్తి, నా కుటుంబ సభ్యులను, ఆ తర్వాత గ్రామస్తులందరినీ నిద్రలేపి సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను" అని నరేంద్ర వివరించారు.వారు గ్రామాన్ని వీడిన కొద్దిసేపటికే కొండచరియలు విరిగిపడి పదుల సంఖ్యలో ఇళ్లు నేలమట్టమయ్యాయి. గ్రామం మొత్తం శిథిలాల కింద కూరుకుపోయింది. ప్రాణాలతో బయటపడిన వారంతా ప్రస్తుతం సమీపంలోని నైనా దేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. ఈ ఘటనతో చాలామంది రక్తపోటు, మానసిక ఒత్తిడితో బాధపడుతున్నారు. ప్రభుత్వం వారికి రూ. 10,000 తక్షణ సాయం అందించింది.జూన్ 20న రుతుపవనాలు ప్రవేశించినప్పటి నుంచి హిమాచల్ ప్రదేశ్‌లో వర్ష సంబంధిత ఘటనల వల్ల 50 మంది, రోడ్డు ప్రమాదాల్లో 28 మంది సహా మొత్తం 78 మంది మరణించినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 16 కొండచరియలు విరిగిపడటం, 19 మేఘ విస్ఫోటాలు, 23 ఆకస్మిక వరదలు సంభవించాయి. అత్యధిక మరణాలు మండి జిల్లాలోనే నమోదయ్యాయి. మరోవైపు, భారత వాతావరణ శాఖ 10 జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరిక జారీ చేసింది.

# డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

### రూపాయిని నిలబెట్టే మార్గమేదీ ?

**ముంబయి,జులై8ప్రజావినికిడి,**
అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. అమెరికా బెదరింపులతో ఇప్పుడు అన్ని రంగాల్లో దెబ్బతినేలా ఉంది. ట్రంప్ సుంకాల వల్ల రానున్న రోజుల్లో డాలర్ మారకం మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్ విలువ రూ. 85.67కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యధేచ్ఛగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో
ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. విదేశీ దిగుమతులు కూడా డాలర్‌ను బలోపేతం చేస్తున్నాయి. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నంటడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ. 85.67 వద్ద డాలర్ మారకం కొనసాగుతున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్



ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్నప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జూన్‌లో భారత ఎగుమతుల కంటే దిగుమతులు అధికంగా చోటు చేసుకోవడం.. రికార్డ్ స్థాయిలో వాణిజ్య లోటు పడటంతో రూపాయిపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. డాలర్‌తో రూపాయి విలువ ఇంతటితోనే ఆగుద్దని అనుకోవడానికి లేదని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లోనూ మందగమన భయాలు, అధిక చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల అంశాలు, ఎఫ్‌ఐఐలు వరుసగా తరలిపోవడం, ఆర్‌బిఐ వద్ద మారకం నిల్వలు తగ్గిపోవడం తదితర అంశాలు రూపాయిని కుదేలు చేస్తున్నాయి. రూపాయి పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో దిగుమతి ఆధారిత అనేక ఉత్పత్తుల ధరలు భారీగా పెరగనున్నాయి. చమురు ధరలు ఎగిసిపడనున్నాయి. అధిక ధరలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. విదేశీ అప్పులు తీవ్ర భారం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత పన్నుల భారాన్ని మోపనుంది. ద్రవ్యోల్బణం ఎగిసిపడనుంది. వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఈ చర్యలను కట్టి చేసేందుకు ఆర్థిక ప్రణాళికలు అవసరం. విదేశాల నుంచి దిగుమతలుపై కఠిన ఆంక్షలు విధించాల్సిందే. అలాగే మన పంట విధానాలను సమీక్షించి ఎగుమతులను ప్రోత్సహించాలి. కరెంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు వాటి లోతెంతో చూపిస్తున్నాయి. విదేశీ రుణం పెరిగి పోయింది. రూపాయి నిలువునా పతనమయ్యింది. వీటికి తోడు చమురు, పెట్రో కంపెనీలపై రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని తెచ్చేందుకు పన్నులు వడ్డించారు. బంగారం పై సుంకాలు వేసి ధరలు పెంచేశారు. జీఎస్టీ మినహాయింపులో ఉన్న నిత్యావసరాలపై కూడా పన్ను వేశారు. ఆర్థిక మంత్రి చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వానికిది ఇప్పుడు అసాధరణ పరిస్థితే. ఆర్థిక వ్యవస్థను ఎలా గాడిన పెట్టాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. వచ్చే కొద్ది నెలల్లో అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు మాంద్యంలో చిక్కుకొంటే, భారత ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్ర సంక్షోభంలోకి జారుకొంటుందని విశ్లేషకులు అంటున్నారు. బ్యాంకింగ్, కరెన్సీ, రుణ సంక్షోభాలు ముంచెత్తుతాయని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. కేంద్ర తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే వృద్ధి రేటు కుప్పకూలు తుందని ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు.

### 2013భూ సేకరణ చట్టం ప్రకారం

## రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి..

**సి పీ ఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్..**



**ప్రజావినికిడి(మొయినాబాద్): జులై 8:** 2013భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సీ పీ ఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధి లోని ఎనికెపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 180 లోని 99.14 గుంటల భూమిని ప్రభుత్వం కేటాయిస్తూ భూమి పూజ చేయడం సరికాదని సీ పీ ఎం పార్టి తీవ్రంగ ఖండిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్నప్పుడు తీసుకువచ్చిన 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఎనికెపల్లి రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా వారి భూములను తీసుకోవడం సరికాదన్నారు. రైతులు కోరుతున్న విధంగ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల సి పీ ఎం నాయకులు ఎనికె పల్లి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నైపుణ్యాలు ఉంటున్నా..

# ఆవిష్కరణలు ఏవీ

### మూస చదువులతో రాణించలేకపోతున్న విద్యార్థులు

### బ్రిటన్ విద్యావిధానం దూరం పెడితేనే మెరుగు

**న్యూఢిల్లీ,జులై8ప్రజావినికిడి,**
దేశీయ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అసరముందని గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత విద్యావిధానానికి అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యా ప్రపంచానికి వెలుగుదివ్వెగా ఉండేది. విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేసేలా శిక్షణ ఉండేది. కేవలం చదువలే గాకుండా అన్నిరంగాల్లో ఆరితేరేలా చేసేది. గురుకుల విద్యా విధానంలో
అలాంటి అద్భుతాలు ఉండేవి. ఆనాడే అందరికీ ఒకే తరహా విద్యావిధానం అమల్లో ఉండేది. నేటి విద్యా విధానంలో మన నైపుణ్యాలు కానరావడం లేదు. సాంకేతికంగా బలంగా ఉంటున్నా ఎందుకనో అద్భుతాలు సాధించడం లేదు. ఐఐటిలు,ఐఐఎంల నుంచి వస్తున్న విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉంటున్నా, ఆవిష్కరణలు రావడం లేదు. ప్రతిదానికి మనం విదేశీ నైపుణ్యాలపై ఆధారపడుతున్నాం. బ్రిటిషర్ల పాలన మొదలయ్యాక మన గురుకులాలను పాతరేశారు. మెకాలే తరహా విద్యావిధానం పట్టుకుని మనం ఇంకా పాకులాడడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరగడం లేదు. దీనికితోడు విద్యార్థులను మానసిక ఆందోళనకు గురి చేస్తోంది. ఒత్తి పరీక్షల్లో పడి విద్యార్థులు అసువులు బాస్తున్నారు.ఇదే విషయాన్ని ప్రధాని సహా మేధావులు కూడా అంగీకరిస్తున్నారు. అయితే దీనిని మార్చే ప్రక్రియను చేపట్టడం ద్వారా భారతీయ విద్యను అంతర్జాతీ స్థాయిలో పోటీపడేలా చేయాలి. బ్రిటీష్ వాళ్లు తమ అవసరాలను తీర్చుకోవడానికి అనుగుణంగా బానిస వర్గాన్ని సృష్టించే విద్యా విధానాన్ని దేశంలో అమలు చేశారు. జాతీయ విద్యా విధానం అమలుకు సంబంధించి జరుగుతున్న ప్రయత్నాలను వేగవంతం చేయాలి. కేవలం డిగ్రీ పట్టాలను అందిచడమే కాకుండా దేశాన్ని ముందుకు నడిపే మానవ వనరులను అదించేలా విద్యా వ్యవస్థ ఉండాల్సి అవసరం గుర్తించాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో కొన్ని మార్పులు జరిగాయి. అయితే ఇంకా చాలా మార్పులు చేయాల్సిన అవసరముంది. ఇప్పుడు పిల్లలంతా ఇతరులపై పోటీ పడేందుకు గూగుల్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రతిదీ గూగుల్‌లో సర్ఛ్ చేయడం అలవాటు చేసుకున్నారు. శారీరక శ్రమతో పాటు మానసిక ధృఢత్వాన్ని ప్రస్తుత విద్యావిధానంలో అమలు కావడం లేదు. మన విద్యా ప్రాంగణాలలో అలాంటి పిల్లలకు అవసరమైన వాతావరణం కల్పించాల్సి ఉంది. ఎన్ఇపి ద్వారా భారతీయ భాషల్లో విద్యనభ్యసించేందుకు తలుపులు తెరుచుకోవాలి. ప్రపంచ విద్యాభ్యాస గమ్యస్థానంగా భారత్ ఎదిగేలా చేయాలి. ఎంతసేపూ మనం విదేశాలకు వెళ్లకుండా మనవద్దకే వచ్చేలా చేయగలగాలి. అప్పట్లో వలస పాలకుల సొంత అవసరాలు తీర్చుకోవడమే ఆ విద్యా వ్యవస్థ లక్ష్యంగా మారింది. ఇప్పటికీ చాలా వరకు మార్పు లేకుండానే అది కొనసాగుతోంది. విద్యావ్యవస్థ అంటే కేవలం డిగ్రీ హోల్డర్లను ఉత్పత్తి చేయడమే కాదు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన మానవ వనరులను అందించాలన్న లక్ష్యం కావాలి.డిగ్రీల కోసం కాకుండా, భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌గా తమను తాము రూపొందించుకునేందుకు యువత సిద్ధం కావాల్సి ఉంది. విద్యా వ్యవస్థను సంకుచిత ఆలోచనల నుంచి బయటికి తీసుకురావాలి. అప్పుడే మన లక్ష్యం నెరవేరగలదు. అందుకు మానవవనరులను అభివృద్ధి చేసే విద్యావిధానం రావాల్సి ఉంది. చదువు ఏదయినా స్వశక్తితో నిలబడగలిగేలా పౌరులను తీర్చిదిద్దగలగాలి.

# జిమ్ కు వెళ్లడం మానేశాకే బరువు తగ్గా..



శరీరంలో పేరుకుపోయిన అదనపు బరువును వదుల్చుకోవాలంటే క్రమం తప్పకుండా జిమ్ కు వెళుతూ చెమటోడ్చాల్సిందేనని నిపుణులు చెబుతుంటారు. అయితే, తాను మాత్రం జిమ్ కు వెళ్లడం మానేశాకే బరువు తగ్గానని బాలీవుడ్ నటి విద్యాబాలన్ చెప్పారు. దీనికి కారణం తన శరీరంలోకి చేరింది కొవ్వు కాదు, వాపు కావడమేనని వివరించారు. చెన్నైకి చెందిన ఓ సంస్థ సూచించిన ప్రత్యేక డైట్ ఫాలో అవుతూ బరువు తగ్గానని తెలిపారు. దాదాపు ఏడాదిగా తాను జిమ్ కు వెళ్లకుండా, ఎలాంటి వ్యాయామం చేయకుండానే స్లిమ్ గా మారినట్లు వివరించారు.కెరీర్ ఆరంభం నుంచి తన బరువు విషయంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న 46 ఏళ్ల విద్యా బాలన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. గతంలో సన్నబడటానికి డైట్లు మార్చినా, కఠినమైన వర్కవుట్లు చేసినా ఫలితం తాత్కాలికమేనని, మళ్లీ బరువు పెరిగేదని గుర్తుచేసుకున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం ఈ ఏడాది మొదట్లో చెన్నైకి చెందిన 'అమురా' అనే న్యూట్రిషనల్ గ్రూప్‌ను సంప్రదించినట్లు ఆమె తెలిపారు. తన శరీరంలో పేరుకుపోయింది కొవ్వు కాదని, అది కేవలం ఇన్ఫ్లమేషన్ (శరీరంలో ఒక రకమైన వాపు) అని వారు చెప్పినట్లు వెల్లడించారు. "వారు నాకోసం ఇన్ఫ్లమేషన్‌ను తొలగించే ప్రత్యేకమైన డైట్‌ను సూచించారు. అది నాకు అద్భుతంగా పనిచేసింది. బరువు అమాంతం తగ్గిపోయింది" అని విద్యాబాలన్ వివరించారు.ఆ డైట్ మొదలుపెట్టిన తర్వాత తనను ఏడాది పాటు వ్యాయామం చేయవద్దని కూడా ఆ సంస్థ సూచించినట్లు ఆమె చెప్పారు. "ఈ ఏడాది మొత్తం నేను అస్సలు వర్కవుట్ చేయలేదు. అయినా అందరూ చాలా స్లిమ్‌గా మారావని అంటున్నారు. నేనెప్పుడూ లేనంత ఆరోగ్యంగా ఉన్నట్లు భావిస్తున్నాను" అని అన్నారు. అయితే, తను పాటించిన పద్ధతి అందరికీ ఇదే ఫలితాన్ని ఇస్తుందని తాను చెప్పడంలేదన్నారు. ఒక్కొక్కరి శరీరం ఒక్కొక్కలాగా ఉంటుందని, దానిని గౌరవించాలని విద్యా బాలన్ చెప్పారు.

# ఎట్టకేలకు ఒటిటిలోకి 'భైరవం'..

%మంచు మనోజ్, బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ కలిసి నటించిన యాక్షన్ డ్రామా చిత్రం 'భైరవం' . విజయ్ కనకమేడల ఈ సినిమాకు దర్శకుడు. తమిళంలో సూపర్‌హిట్‌గా నిలిచిన 'గరుడన్' అనే సినిమా రీమేకే ఈ చిత్రం. ఈ ఏడాది మే 30న ఈ సినిమా విడుదలైంది. అయితే దాదాపు నెలన్నర రోజుల తర్వాత ఈ సినిమా ఒటిటిలో రానుంది. ప్రముఖ ఒటిటి సంస్థ 'జి5'లో ఈ సినిమా జూలై 18వ తేదీ నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని జి5 అధికారికంగా ప్రకటించింది. ఇందకు సంబంధించి ఓ చిత్రానికి సంబంధి ఓ గ్లింప్స్‌ని పోస్ట్ చేసింది.ఇక ఈ సినిమాకు శ్రీచరణ్ పాకాలా సంగీతం అందించగా.. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ ఈ సినిమాను నిర్మించారు. హీరోయిన్లుగా ఆదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై హీరోయిన్లుగా నటించారు. అలనాటి నటి జయసుధ కీలక పాత్రలో ఈ సనిమాలో కనిపించారు. మరి థియేటర్‌లో అంతగా ఆకట్టుకోలేకపోయిన ఈ సినిమా ఒటిటిలో ప్రేక్షకుల మనస్సు దోచుతుందో..? లేదో..?




## మాస్ మహారాజా రవితేజ సోదరుడు కుమారుడు గ్రామీణ యాక్షన్ డ్రామా'మారెమ్మ'




మాస్ మహారాజా రవితేజ సోదరుడు రఘు కుమారుడు మాధవ్ రూరల్ రస్టిక్ మూవీ 'మారెమ్మ' తో హీరోగా సినిమాల్లోకి అడుగుపెడుతున్నారు. ఈ సినిమాకు మంచాల నాగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. మోక్ష ఆర్ట్ బ్యానర్‌పై మయూర్ రెడ్డి బండారు తమ ప్రొడక్షన్ నంబర్ 1గా నిర్మిస్తున్నారు. సోమవారం మేకర్స్ ఈ చిత్రం ఇంపాక్ట్ ఫుల్ టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్ రెండింటినీ రిలీజ్ చేశారు. ఇది పవర్‌ఫుల్ రూరల్ గ్రామీణ యాక్షన్ డ్రామాగా ఉంటుందని హామీ ఇస్తోంది. ఫస్ట్ లుక్ మాధవ్‌ను రూరల్ అవతార్‌లో పరిచయం చేస్తుంది. చెక్డ్ షర్ట్, లుంగీ ధరించి, మెడలో క్యాజువల్‌గా చుట్టుకున్న టవల్‌తో, మాధవ్ రగ్గడ్ రూరల్ హీరోగా కనిపించారు. అతని చెదిరిన జుట్టు, గడ్డం ఆ పాత్రకు పర్ఫెక్ట్‌గా సరిపోయింది. పోస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంచబడిన ఒక గేదెబలం, ఆధిపత్యాన్ని సూచిస్తుంది. ఈ చిత్రంలో మాధవ్ సరసన దీపా బాలు కథానాయిక గా నటిస్తోంది.

# సంగీత దర్శకుడు కీరవాణి తండ్రి శివశక్తి దత్త కన్నుమూత

ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తండ్రి, ప్రముఖ గేయ రచయిత, స్క్రీన్ రైటర్ శివశక్తి దత్త (92) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో మంగళవారం ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.శివశక్తి దత్త కేవలం కీరవాణి తండ్రిగానే కాకుండా, తెలుగు చిత్ర పరిశ్రమలో రచయితగా తనదైన ముద్ర వేశారు. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్', 'చత్రపతి', 'సై', 'రాజన్న', 'హనుమాన్' వంటి అనేక విజయవంతమైన చిత్రాలకు



ఆయన అద్భుతమైన పాటలు రాశారు. అంతేకాకుండా కొన్ని సినిమాలకు స్క్రీన్ రైటర్‌గా కూడా ఆయన సేవలు అందించారు.

ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళికి శివశక్తి దత్త పెద్దనాన్న అవుతారు. రాజమౌళి తండ్రి, ప్రముఖ కథా రచయిత వి. విజయేంద్ర ప్రసాద్‌కు ఈయన స్వయానా సోదరుడు. శివశక్తి దత్త మరణంతో కీరవాణి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఆయన మరణంతో టాలీవుడ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## సత్యభామగా చేయడం లక్కీగా భావిస్తున్నా



కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'.మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా కథానాయిక మాళవిక మనోజ్ పాత్రికేయులతో మాట్లాడుతూ "దర్శకుడు రామ్ 'ఓ భామ అయ్యో రామ' కథ చెప్పగానే నాకు ఎంతో నచ్చింది. ఈ సినిమాలో నా నిజ జీవితానికి ఎలాంటి పోలికలు లేని సత్యభామ పాత్ర చేశాను. నాకు తెలుగు రాకపోయినా.. దాని భావం అర్థం చేసుకుని నటించాను. ఈ సినిమాలో కోసం నాకు స్విమింగ్ రాకపోయినా.. ఓ సన్నివేశంలో షూటింగ్ వాయిదా పడటం ఇష్టం లేక నేను భయపడుతూనే స్విమింగ్ చేశాను.నాకు ఎంతో భయమేసిన సినిమా కోసం చేశాను. సుహాస్ ఎంతో హార్డ్‌వర్క్ చేస్తాడు. సినిమా సెట్‌లో సినిమా కోసం మాత్రమే మాట్లాడతాడు. ఈ సినిమాలోని లవ్ సన్నివేశాల్లో ఫీల్ కొత్తగా ఉంటుంది. తప్పకుండా అందరూ ఎంజాయ్ చేస్తారు. ఎంటర్‌టైన్ అవుతారు. ఈ సినిమా చేయడం, ఇలాంటి పాత్ర లభించడం, సత్యభామ పాత్ర చేయడం నేను ఎంతో లక్కీగా భావిస్తున్నాను. నాకు ఎప్పుడూ, డిఫరెంట్‌గా చాలెంజింగ్ (%జష్ట్రుశ్రీశ్రీవఅస్త్రఱఅస్త్ర ఎఱటటవతీవత్%) పాత్రలు చేయాలని ఉంటుంది. ప్రతి సినిమాలో రొటీన్ పాత్రలు చేస్తే నాకే కాదు ఆడియన్స్‌కు కూడా బోర్ కొడుతుంది. నన్ను నేను ప్రతి సినిమాలో వైవిధ్యమైన పాత్రల్లో చూసుకోవడమే నాకు ఇష్టం"అని అన్నారు.

# కింగ్డమ్ డేట్ ఫిక్స్.. రికార్డులు తగలబెట్టే ప్లాన్..!

విజయ్ దేవరకొండ గౌతం తిన్ననూరి కాంబినేషన్ లో సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో వస్తున్న సినిమా కింగ్డమ్. భారీ యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతున్న ఈ సినిమా రిలీజ్ డేట్ పై మొన్నటిదాకా కన్ ఫ్యూజన్ ఏర్పడింది. జూన్, జూలై ఈ రెండు నెలల్లోనే సినిమాను రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకున్నారు. జూన్ 30 నుంచి సినిమా వాయిదా పడింది. కొత్త రిలీజ్ డేట్ చెప్పలేదు. విజయ్ ఫ్యాన్స్ కింగ్డమ్ రిలీజ్ ఎప్పుడూ అంటూ ఎటాక్ చేయడం మొదలు పెట్టారు.ఇన్ని విషయాల మధ్య ఫైనల్ గా కింగ్డమ్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు మేకర్స్. జూలై 31న కింగ్డమ్ రిలీజ్ ఫిక్స్ చేశారు. అంతేకాదు రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ కోసం ఒక టీజర్ ని కూడా వదిలారు మేకర్స్. కింగ్డమ్ సినిమాపై విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ స్పెషల్ ఇంట్రెస్ట్ గా ఉన్నారు. సినిమా నుంచి ఇప్పటివరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ అంతా కూడా అంచనాలు పెంచింది. విజయ్ దేవరకొండ కింగ్డమ్ తో సూపర్ కంబ్యాక్ ఇస్తాడని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. ఈ మూవీలో భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తుంది. విజయ్ తో అమ్మడి జోడీ కూడా అదిరిపోయేలా ఉంది. ఆల్రెడీ వీరిద్దరి మధ్య వచ్చిన ఒక సాంగ్ కూడా సూపర్ హిట్ అయ్యింది. కింగ్డమ్ కి అనిరుద్ మ్యూజిక్ కూడా మరో హైలెట్ అంటున్నారు. రిలీజైన సాంగ్స్, టీజర్ లో బిజిఎం అన్నీ కూడా అనిరుద్ మార్క్ ని చూపిస్తున్నాయి. ఇక విజయ్ దేవరకొండ కింగ్డమ్ యాక్షన్ సీన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. సినిమా లో విజువల్స్ అన్నీ చాలా బాగున్నాయి. తప్పకుండా ఫ్యాన్స్ కి ఒక మంచి మాస్ ఫీస్ట్ అందించేలా ఈ సినిమా ఉంటుందనిపిస్తుంది. జెర్సీ తర్వాత గౌతం తిన్ననూరి డైరెక్ట్ చేసిన సినిమాగా కింగ్డమ్ పై భారీ హైప్ ఉంది. మరి ఈ అంచనాలను సినిమా అందుకుంటుందా లేదా అన్నది చూడాలి. విజయ్ దేవరకొండ మాత్రం కింగ్డమ్ తో మరోసారి తన బాక్సాఫీస్ స్టామినా ప్రూవ్ చేసుకోవాలని ఫిక్స్ అయ్యాడు. టీజర్, సాంగ్స్ లోని మాస్ కంటెంట్ చూస్తే నిజంగానే విజయ్ కోరుకునేలా సూపర్ హిట్ కాదు కాదు బ్లాక్ బస్టర్ వైబ్ కనిపిస్తుంది.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613